బీఆర్ఎస్ గురుకుల బాట

- ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో కమిటీ
- గురుకులాలు, కేజీబీవీ, మాడల్ స్కూళ్ల పరిశీలన
- 30 నుంచి వచ్చే నెల 7 వరకు టూర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుసగా కొనసాగుతున్న మరణాలు, విషాద ఘటనల నేపథ్యంలో ఆయా విద్యాసంస్థల్లో నెలకొన్న పరిస్థితులను తెలుసుకునేందుకు పార్టీ తరఫున గురుకులబాట పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. 30 తేదీ నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యాసంస్థలతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను, కాలేజీలను పరిశీలిస్తామని చెప్పారు. గురుకుల బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొంటారు. బాలికల విద్యాసంస్థల్లో పార్టీ తరఫున విద్యార్థి విభాగం మహిళా నాయకులు, పార్టీ మహిళా నాయకులు సందర్శిస్తారని తెలిపారు. జడ్పీ చైర్మన్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మహిళా సీనియర్ నాయకులు గురుకుల విద్యాసంస్థలను సందర్శించి బాలికల సమస్యలను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని వివరించారు.

విద్యార్థులను పొట్టనపెట్టుకుంటున్న పాపిష్టి పాలన

ముఖ్యమంత్రికి పరిపాలన అనుభవం లేకపోవడం, కీలకమైన విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకొని నిర్లక్ష్యం చేస్తుండటం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని కేటీఆర్ దుయ్యబట్టారు. మొదటి సంఘటన జరిగినప్పుడే స్పందించి ఉంటే ఇంతమంది విద్యార్థుల ప్రాణాలు పోయి ఉండేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రికి ఆ పిల్లల తల్లిదండ్రుల కడుపుకోత కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఢిల్లీకి 28 సార్లు వెళ్లడానికి ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చనిపోతుంటే కనీసం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించాలన్న సోయిలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు సరైన అన్నం పెట్టడం, వారి బాగోగులు చూసుకోవడం కూడా చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరితే బీఆర్ఎస్వీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, విద్యార్థులను పొట్ట పెట్టుకుంటున్న పాపపు పాలన అని మండిపడ్డారు. విద్యార్థుల చావులను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుందన్నారు. నిర్వహణ చేతకాక ఈ ప్రభుత్వం గురుకుల, పాఠశాల విద్యను పూర్తిగా సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను చదవుకు దూరం చేసే కుట్రలో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత నిర్దయగా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. వరుసగా ఇన్ని సంఘటనలు జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్టు కూడా లేదా? అని ప్రశ్నించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో కమిటీ

గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో అపారమైన అనుభవమున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని నియమిస్తున్నామని కేటీఆర్ ప్రకటించారు. కమిటీలో డాక్టర్ ఆంజనేయులుగౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజారాంయాదవ్, వాసుదేవరెడ్డి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన ప్రవీణ్‌కుమార్‌కు విద్యాసంస్థల నిర్వహణ, అక్కడి సమస్యలపై సమగ్ర అవగాహన ఉందన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే గురుకుల బాటలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థలతో పాటు కస్తూర్బా కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ కాలేజీలను సందర్శించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకుల విద్యాలయాల్లో స్థితిగతులు, సౌకర్యాలు సహా అన్ని పరిస్థితులను కమిటీ ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు పరిశీలిస్తుందన్నారు.

48 మందిని మింగిన నిర్లక్ష్యం

గురుకులాల్లో విద్యార్థులు మరణించడం, విషాహారం కారణంగా విద్యార్థులు దవాఖానల పాలవుతున్న ఘటనలపై కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. పాలనను గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల చావులకు ఈ ముఖ్యమంత్రే కారణమవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రవ్యాప్తంగా 48 విద్యార్థులు మరణించడం బాధాకరమన్నారు. విద్యాసంస్థల్లోని దుర్భర పరిస్థితులను తట్టుకోలేక 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, 8 మంది అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని, నలుగురు విషాహారం తిని, మరో 13 మంది అనారోగ్యంతో చనిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడాది కాలంలో 38 సార్లు ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని, 886 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై దవాఖానల పాలు కాగా, నలుగురు విద్యార్థులు మరణించారన్నారని వివరించారు. వాంకిడిలో విషాహారం తిని శైలజ అనే విద్యార్థిని చనిపోయిన ఘటన మరవకముందే మహబూబ్‌నగర్ జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం చూస్తుంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని మండిపడ్డారు.

రాజకీయాల కోసం కాదు

కమిటీ అందించే నివేదిక ఆధారంగా గురుకుల విద్యాసంస్థల సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి సూచిస్తామని కేటీఆర్ చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే వివిధ రూపాల్లో ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ అంశాన్ని తాము రాజకీయం చేయాలని ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల మరణాలను నివారించడంలో విఫలం కావడం, వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించలేకపోతుండటంపై ప్రభుత్వమే ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కమిటీ నివేదికలో ప్రస్తావించే అంశాలను తాము శాసనసభలో లేవనెత్తుతామని కేటీఆర్ పేర్కొన్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ బుధవారం సంక్షేమ భవన్‌ను ముట్టడించిన బీఆర్ఎస్ విద్యార్థి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

సంక్షేమ భవన్‌ను ముట్టడించిన బీఆర్ఎస్వీ

- పలువురి నాయకుల అరెస్టు
- కాంగ్రెస్ పాలనలో గురుకులాలు అస్తవ్యస్తం
- ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఉద్యమం: గెల్లు

హైదరాబాద్, నవంబర్27 (నమస్తే తెలంగాణ): గురుకులాలు, జడ్పీ స్కూళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ వద్ద బీఆర్ఎస్వీ మెరుపు ధర్నాకు దిగింది. ఈ సందర్భంగా పోలీసులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సహా విద్యార్థి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల మరణాలు, ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. కేసీఆర్ హయాంలో దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ గురుకులాలు.. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లపై నమ్మకం పోతున్నదని తెలిపారు. సర్కార్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ పర్యటిస్తుందని తెలిపారు. అరెస్టయిన బీఆర్ఎస్వీ నేతలను కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు దేవీశ్రీప్రసాద్, ఆంజనేయగౌడ్ పరామర్శించారు.

విద్యార్థుల ప్రాణాలంటే లెక్కేలేదా?

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫైర్

మహబూబ్‌నగర్, నవంబర్ 27 : పాఠశాలలు, వసతిగృహాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు దవాఖానల పాలవుతుంటే కలెక్టర్లు, అధికారులు ఏం చేస్తున్నారని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. మాగనూరు పాఠశాల, మహబూబ్‌నగర్ ఎస్సీ బాలికల వసతిగృహం ఘటనల్లో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న మాగనూర్ పాఠశాల విద్యార్థులను బుధవారం ఆయన పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. విద్యార్థులు దవాఖాన పాలైతే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ నేతల అరెస్టు సిగ్గుచేటు

- సబితా ఇంద్రారెడ్డి మండిపాటు

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఫుడ్‌పాయిజన్‌కు గురై బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మితోపాటు ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అని మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ తీరును ఎక్స్ వేదికగా ఎండగట్టారు. ఆదివాసీ మహిళా ఎమ్మెల్యే మీద నోరు జారిన సబ్‌కలెక్టర్‌పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దునిద్ర వీడడంలేదని, మానవత్వం లేకుండా వ్యవహరించడం చాలాబాధ కలిగిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

బుధవారం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, సతీష్ రెడ్డి, కిషోర్ గౌడ్, గోసుల శ్రీనివాస్ యాదవ్

ఇంకా ఎంతమంది చావాలి?

- పిల్లల చావుల పాపం కాంగ్రెస్‌ది కాదా?
- విద్యార్థుల తల్లుల గర్భ కోశానికి కారణం ఎవరు?
- ఇంత జరిగినా ఒక్క సమీక్ష నిర్వహించారా?
- రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా?
- బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇప్పటి వరకు 49మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఆ పిల్లల చావుల పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదా? అని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ నిలదీశారు. విద్యార్థుల తల్లుల గర్భశోకానికి కారణం రేవంత్‌రెడ్డి సర్కార్ కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 48మంది పిల్లలు చనిపోయినా.. సీఎం, మంత్రుల్లో చలనం లేదని, ఇంకా ఎంతమంది చనిపోతే స్పందిస్తారని మండిపడ్డారు. వీటిని ప్రభుత్వ హత్యలుగా భావిస్తున్నామని తెలిపారు. ఇంత జరిగినా గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై సమీక్ష నిర్వహించరా? అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా? అని ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్ నేతలు కిశోర్‌గౌడ్, వై సతీశ్‌రెడ్డి, విద్యార్థి నాయకులు శ్రీనివాస్‌యాదవ్, శరత్‌చంద్ర, మనోజ్, వీరస్వామి, నాగరాజు, ప్రశాంత్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో తినటానికి వీల్లేని అన్నం పెట్టారని, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థిగా ఆ చేదు అనుభవం తనకు ఉన్నదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలో పదేండ్లపాటు మంచి భోజనం, నాణ్యమైన విద్య అందించినట్టు తెలిపారు. కాంగ్రెస్ 11నెలల పాలనలో గురుకులాల ప్రతిష్ఠ అధఃపాతాళానికి పడిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

విజయోత్సవాలకు నైతిక హక్కు ఎక్కడిది?

గురుకులాల్లో తరచూ ఫుడ్‌పాయిజన్ ఘటనలపై హైకోర్టు మొట్టికాయలు వేస్తే.. పిల్లలు కుర్‌కురేలు తినటం వల్లే ఫుడ్‌పాయిజన్ అయిందని చెప్పారని, ఇంతకన్నా చేతగాని ప్రభుత్వం ఉన్నదా? అని ఎర్రోళ్ల శ్రీనివాస్ నిలదీశారు. బయటి ఫుడ్ తినటంతోనే పాయిజన్ అయ్యిందని కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే అంటున్నారని, విద్యార్థులేమో తాము ఎక్కడా ఏమీ తినలేదని చెబుతున్నారని పేర్కొన్నారు. పేద పిల్లలకు కడుపు నిండా నాణ్యమైన భోజనం పెట్టలేని మీకు విజయోత్సవాలు జరుపుకొనే నైతిక హక్కు ఎక్కడిది? అని నిలదీశారు.

మీకు బిర్యానీలు.. బీద బిడ్డలకు బొద్దింకలా?

బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గురుకులాలు, ప్రభుత్వ బడుల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఉన్నవి 'గురుకులాలా లేక నరకకూపాలా? అని ప్రశ్నించారు. "మీకు బిర్యానీలు.. బీద బిడ్డలకు బొద్దింకలా? మీకు విందు భోజనాలు.. విద్యార్థులకు విషమా" అని నిలదీశారు. తెలంగాణ తెగువ చూపించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రభుత్వ పెద్దల అనాలోచిత నిర్ణయాలతో 48 మంది గురుకుల విద్యార్థులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ సంక్షేమభవన్‌ను ముట్టడించిన బీఆర్ఎస్ విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడాన్ని సతీశ్‌రెడ్డి ఖండించారు. మంచి భోజనం పెట్టాలని అడిగితే అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న వరుస దారుణాలపై మేధావులు నోరు విప్పాలని డిమాండ్ చేశారు.

మదనాపురం గురుకులంలో విద్యార్థి ఆత్మహత్య

- డార్మిటరీ గదిలో మధ్యాహ్నం ఫ్యాన్‌కు ఉరి
- కబడ్డీలో తీవ్రంగా గాయపడిన ప్రవీణ్
- విద్యార్థి మృతిపై అనుమానాలు



వనపర్తి జిల్లా దవాఖాన ఎదుట రోదిస్తున్న ప్రవీణ్ తల్లి సత్యమ్మ; విద్యార్థి ప్రవీణ్ (ఫైల్)

వనపర్తి, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)/మదనాపురం: రాష్ట్రంలో గురుకులాల్లో విద్యార్థుల వరుస మరణాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే 48 మంది విద్యార్థులు వివిధ కారణాలతో అసువులు బాసారు. బుధవారం వనపర్తి జిల్లా మదనాపురం ఎస్సీ బాలుర గురుకులంలో మరో విద్యార్థి పట్టపగలు ఫ్యాన్‌కు ఉరేసుకొని ప్రాణాలు తీసుకోవడం కలకలం రేపింది. ఈ ఘటనపై దళిత సంఘాలు భగ్గుమంటున్నాయి. మదనాపురం మండలం కొన్నూరుకు చెందిన శ్రీనివాసులు, సత్యమ్మ దంపతులకు ఇద్దరు కొడుకులు, ఓ కూతురు ఉన్నారు. రెండో కొడుకైన ప్రవీణ్ (13) మంగళవారం సాయంత్రం కబడ్డీ ఆడినప్పుడు ప్రవీణ్‌కు గాయాలయ్యాయి. గాయాలైన ప్రవీణ్‌కు గురుకులంలో ఉండే హెల్త్ టేకర్ టాబ్లెట్లు ఇచ్చారు. గాయపడిన విషయాన్ని టీచర్ ఫోన్‌లో ప్రవీణ్ తల్లిదండ్రులతో మాట్లాడినట్టు చెబుతున్నారు. బుధవారం టిఫిన్ చేసిన అనంతరం ప్రార్థనకు వెళ్లాడు. ఆ సమయంలో తనకు బాగా తలనొప్పి వస్తున్నదని టీచర్‌కు చెబితే టాబ్లెట్ వేసుకొని విశ్రాంతి తీసుకొమ్మన్నారు. డార్మిటరీలోకి వెళ్లిన ప్రవీణ్ అక్కడి ఫ్యాన్‌కు బ్లాంకెట్‌తో ఉరేసుకున్నాడు. ప్రవీణ్ బాబాయి గురుకులానికి చేరుకొని టీచర్లతో ఆరా తీశారు. గదికి వెళ్లి చూడగా ప్రవీణ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. మదనాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి వనపర్తికి జిల్లా దవాఖానకు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు ధ్రువీకరించారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2024-25 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 27/11/2024

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-12-2024 as shown below:

Br.Hyderabad: Ground Floor, Opp. Surabhi Complex, Bank Street, Sultan Bazar, Hyderabad-500001, Ph: 040-23205381:-
11246400034530,11246400032112,11246400034381,11246400033649,11246400034571,11246400037046,11246400032245,11246400032492,11246400037913,
11246400031759,11246400034399,11246400032518,11246400038051,11246400033516,11246400032229,11246400034514,11246400035081,11246400037319,
11246400032294,11246400034597,11246400035180,11246400038838,11246400032302,11246400032666,11246400036147,11246400033532,11246400032310,
11246400032674,11246400028854,11246400033540,11246400034449,11246400033722,11246400033524,11246400033581,11246400032567,11246400032617,
11246400036931,11246400032153,11246400032575,11246400032625,11246400033821,11246400022204,11246400033391,11246400032278,11246400033862,
11246400024838,11246400032070,11246400032286,11246100064456,11246400028904,11246400033433,11246400021289,11246400026312,11246400035982,
11246400034050,11246400026569,11246400029043,11246400035032,11246400035354,11246400028540,11246400033151,11246400035057,11246400036923,
11246400029647,11246400037087,11246400029472,11246400032047,11246400030876,11246400024317,11246400024879,11246400032062,11246100064449,
11246400027500,11246400034175,11246400032138,11246400035693,11246400037327,11246400034183,11246400032260,11246400034258.
Br. Hyderabad/Malakpet : Ground Floor, DNO.16-11-20/6/6/1/1, Opp T V Tower, Gafoor Bagh, Hyderabad - 500036, Ph no. 24540000 :-
18266100118493,18266100118758,18266400015571,18266400017536,18266400019300.
Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram- 500 070, Ph no. 9160414430 :- 19436400045097,19436400053505,19436400053349,19436500010975,19436500013300,19436500010561.
Br. Hyderabad/Alkapur Township: Sri Sai Meadows, 7-16/1/2/11 C, Plot C1 & C2, Road No.8, Alkapur Township, Puppalaguda, Manikonda Muncipality, Hyderabad, Telangana - 500 089 :- 23256400006376,23256400003860,23256400006921,23256700003487,23256400002821.
Br. Khammam: H.No:16-13-295, Ground Floor, Opposite Rest-INN Hotel, Bypass Road, Khammam, Telangana- 507 002, Ph No. 08742228800 :-
23036400021561,23036400021702,23036400030950,23036400035801,23036400036874,23036400037195,23036400039423,23036400039647,23036400042427,
23036400045958,23036400046196,23036400046204,23036400046840,23036400047251,23036400047400,23036400047632,23036400047665,23036400047772,
23036400047855,23036400050222,23036400050883,23036400051022,23036400051766,23036400051816,23036400053218,23036400054315,23036400054380,
23036400059280,23036400053200,23036400048945,23036400050933,23036400051006,23036400051808,23036400056443.
Br. Karim Nagar: H.No:8-6-51, Kothirampur Chorasta, X- Road, Opp. NEXA Showroom, Hyderabad Road, Karimnagar- 505 001 :-
23086400013571,23086400017739,23086400017499,23086400014611,23086400013191,23086400014314,23086400017762,23086400017432,23086400016830.
Br.L.B.Nagar: Plot No. 142/A, Sbh Colony, Venture 2, Near L B Nagar Ring Road, Lb Nagar, RANGAREDDI, Telangana, 500 074,Ph no. 04024037333 :-
16726400037125,16726400037133,16726400037117,16726400033934,16726400014843,16726400021525,16726400029866,16726400036523,16726400036549,
16726400036531,16726400025179.
Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri- 500 062, Ph no.040-27121527 :-
16026400062805,16026400066780,16026400075583,16026400069032,16026400066798,16026400075575,16026400071467,16026400066814,16026400077977,
16026400071657,16026400066822,16026400076581,16026400071871,16026400067499,16026400082811,16026400071970,16026400075195,16026400070188,
16026400072309,16026400069214,16026400070162,16026400072390,16026400055395,16026400076656,16026500011223,16026400056849,16026400076649,
16026400057797,16026500011504,16026400079650,16026400067101,16026500012080,16026400079056,16026500010621,16026500011199,16026400080443,
16026400054406,16026500011249,16026400065501,16026500011272,16026300038236,16026400074081,16026500010894,16026300038244,16026400074222,
16026400066830,16026300038251,16026400082704,16026400067424,16026300038277,16026500013146,16026400067432,16026300038285,16026500013708,
16026400067440,16026500010902,16026300031736,16026400067465,16026500010795,16026300031884,16026300036818,16026400056013,16026300032197,
16026400068513,16026400061765,16026300015929,16026400072440,16026400066905,16026300015911,16026400079726,16026400040546,16026300031876,
16026400056724,16026400058399,16026300032031,16026400056732,16026300031868,16026400055502,16026300031777,16026400066251,16026300024087,
16026400066772,16026300031611.
Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Medchal Malkajgiri, Hyderabad-500047, Ph: 040-27050638:-
16676400048228,16676400056767,16676400031356.
Br. Secunderabad: Shop No. 7, Ground Floor, Legend Crystal Building, Penderghast Road, Near Paradise Circle, Secunderabad, Hyderabad - 500 003, Ph. 040-27890256 :- 13956400014971,13956400021588,13956400021885,13956400024715,13956400013064,13956400021596,13956400022040,
13956400025217,13956400020390,13956400021794,13956400023089,13956400026157,13956400017610,13956400021992,13956400023469,13956400026348,
13956400020838,13956400022008,13956400023642,13956400026967,13956100066610,13956400021984,13956400023709,13956400025571,13956400021059,
13956400022016,13956400023733,13956400025555,13956400021075,13956400022065,13956400025670,13956100066768,13956400021349,13956400022081,
13956400025738,13956100066867,13956400021372,13956400024871,13956400025688,13956500008006,13956400021406,13956400025290,13956400025704,
13956500007818,13956400021356,13956400025514,13956400022198,13956500007719,13956400021364,13956400024137,13956400023154,13956500008378,
13956400021380,13956400016091,13956400023162,13956500008154,13956400021539,13956400023238,13956400023170,13956500008386,13956400021562,
13956400024723,13956400023188,13956500012826,13956400021554,13956400025902,13956400023311,13956500012842,13956400021570,13956400025837,
13956400023329,13956500011968,13956400021679,13956400021729,13956400023493,13956500010838.
Br. Serilingampally: Vijaya Hospital Building, Madeenaguda, Serilingampally, Rangareddy- 500 049, Ph no. 040-23044355 :-
16886400060251,16886400089748,16886400097634,16886500023290,16886400075580,16886400090555,16886400098541,16886500023316,16886400075598,
16886400091009,16886500021625,16886500023324,16886400076687,16886400091835,16886500021864,16886500023837,16886400080507,16886400092163,
16886500022128,16886500024017,16886400082040,16886400092171,16886500022300,16886500024231,16886400086884,16886400092601,16886500022383,
16886500024579,16886400089433,16886400094235,16886500023159,16886500028497.
Br. Uppal Kalan: Main Road, Uppal, Hyderabad, Medchal Malkajgiri- 500 039, Ph: 040-27203599 :- 15836100310267,15836400046710,
15836400049201,15836400051918,15836400046819,15836400047288,15836500008669,15836500009147,15836500010012,15836500010905,15836100301910,
15836500009527,15836100304732,15836500009642,15836400049615,15836100306877,15836400048765,15836100305481,15836500009956,15836400048856.
Br. Warangal: 11-25-131, SSS Plaza, Mg Road, Warangal, Warangal Urban- 506 002, Ph no. 0870 2500159 :- 17566400048915,
17566400049566,17566400049749,17566400049806,17566400050432,17566400050440,17566400053402,17566400053477,17566400053519,17566400055043,
17566400055076,17566400056561,17566400056587,17566400057049,17566400057056,17566400057064,17566400058914,17566400059003,17566400064383.
Br. Hyderabad/Lakadi Ka Pul: Maruthi Plaza, Building No 6-2-981, Beside Shahdan College, Khairatabad, Lakdi Ka Pul, Hyderabad- 500 004, Ph.040-23322966:- 13326400008540,13326400010454,13326400004697,13326400005504,13326400007500,13326400007567,
13326400010439,13326400006700,13326400001628, 13326400005561,13326400005892.
Br. Hyderabad/ Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, - 500 082, Ph. 04023357575:-
14736500013118,14736400048255,14736400038801,14736500011419,14736500010742,14736400044437,14736400042803,14736400048602,14736500011047,
14736400044429,14736400042746,14736400043488,14736500010262,14736400038454,14736400042738,14736400045624,14736500010601,14736400050111,
14736400038942,14736400045780,14736500010858,14736400050343,14736400040757,14736400039254,14736500013670,14736400051317,14736400045277,
14736400039221,14736500010668,14736400038561,14736500011310,14736400039213,14736400041748,14736400042290,14736500014553,14736400039239,
14736400042043,14736400044882,14736400048784,14736400039247,14736400042589,14736500011252,14736400048768,14736400041268,14736400046267,
14736400038793,14736400048776,14736400045061,14736400037738,14736400045137,14736500011427,14736400045798,14736500011062,14736500011286,
14736500011500,14736400041359,14736400039288,14736400039536,14736400039429,14736400047729,14736400039304,14736400036383,14736400039270.
Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O, Rangareddy- 500 081, Ph no.0 40-23115250:-
15556400024414,15556400024935,15555600001222,15556400033522,15556400016444,15556400033902,15556500005933,15556400017640,15556500006600,
15556500007269,15556500007293,15556500007624,15556100282247,15556400035790,15556400037200,15556500006469,15556500005818,15556100282692,
15556100281371,15556400027672,15556400028720,15556400031013,15556500006105,15556400030353,15556400030361,15556400030379,15556400030593,
15556400025445,15556400030726,15556400030775,15556400030882,15556400030890,15556100281330,15556400025890,15556400035105,15556400035527,
15556400031153,15556400033993,15556500006329.
Br. Kukatpally: Ground Floor , G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District-500072, Ph no. 040-23053075:- 15696400032163,15696400035695,15696400039705,15696400031249,15696700010984,15696400031868,15696700006917,
15696500007446,15696400032460,15696400032205,15696700010091,15696400032841,15696400036107,15696400034912,15696500008154,15696400034888,
15696400036115,15696400036925,15696400031629,15696400032353,15696400036099,15696400025605,15696400031637,15696400032361,15696100631355,
15696400026462,15696400035125,15696500007305,15696500008089,15696500007115.
Br. Ramachandrapuram: D.No. 25-35/1/G,Plot No 14 &15 ,NH-9, Opp. Mandal Office, Ramachandra Reddy Nagar, Ramachandrapuram, Hyderabad, Sanga Reddy District,Telangana, Medak, Telangana-502 032, Ph no. 08455281145 :-
16056400090266,16056400098517,16056100282379,16056400074195,16056400093450,16056400076299,16056400073767,16056400093393,16056400080275,
16056400080283,16056400092403,16056400093310,16056400092551,16056400092692,16056400092700.
Br. Hanamkonda: No: 2-6-1045/1/B, KLN Reddy Colony Hanamkonda, Main Road, Warangal, Telangana- 506 001 Ph: 7774055586:-
23426400005492,23426400006003,23426400006011,23426400006128,23426400005864,23426400005088,23426400003471,23426400003661.
Br. Mahabubnagar: H No.10-5-87/2A, Plot No, 4 & 13, Srinivas Colony, Yenugonda Street, Mahabubnagar, Telangana - 509 001:-
23986400003680,23986400003698,23986400003714,23986400005826,23986400006410.
Br. Suryapet: SRK Estate, Bypass Road, Near Sri Chaitanya School, Vidyanagar, Suryapet, Telangana-508 213, Ph No. 08684223340:-
23636400023358,23636400018416,23636400018424,23636400019083,23636400018168,23636400010447,23636400010587,23636400019216,23636400019067,
23636400019224,23636400021030.
Br. Hyderabad / Mehdipatnam: Elevated Ground Floor, MM Heights, Khader Bagh Road, Karol Bagh Society, Mehdipatnam, Hyderabad- 500 028, Ph. 040 29302389:- 23896500000876,23896400013763,23896400009563,23896400011411,23896400011742,23896400013771,
23896400009571,23896400011429,23896400011759,23896400013797,23896400009613,23896400011452,23896400013110,23896500000504,23896400009621,
23896400011460,23896400013755,23896400006692,23896400009647,23896400011486,23896400011494,23896400011585,23896400011601,23896400011700.
Br. Kompally: 1-115/BK-01,02, Kavi commercial complex, Bank Street, Bollarum Road, KomPally, Medchal Malkajgiri-500014:-
23706400007139,23706400001819,23706400001793,23706400002064,23706400003310.
Br. Hyderabad / Somajiguda: Shop No. 2 & 3 ,D No. 6-3-1092/A/G -2 & 3, Shanti Sikhara Complex, Somajiguda, Raj Bhavan Road, Hyderabad, Telangana- 500 082:- 25256400000237,25256400000534,25256400000807,25256400000682,25256400000195,25256400000666.
Br. Siddipet : #2-2-237, KRNR Road, Opposite to Integrated Market, Karim Nagar Road, Siddipet, Telangana- 502 103:-
24576400000718,24576400001252,24576400000692,24576400001542,24576400001534.
Branch Hyd / Vengal Rao Nagar: D No.8-3-191/95, Vengal Rao Nagar, Hyderabad, Telangana, 500038:- 24716400000454.
Hyd / Hasthinapuram: Building No 8-6-906 on Plot Nos: A/1,B/1,C/1 & D1, Hasthinapuram, Sagar Road, Beside Pochamma Temple, Ranga Reddy, Hyderabad, Telangana:- 24656400002037,24656400002052,24656400001344.
Br. Kamareddy : Ground Floor, #5-5-98.Beside Municipal Office, Kamareddy, Telangana- 503 111:-
24316400004083,24316400003838.

Bangalore 27-11-2024 Vice President & Zonal Head